

న్యూఇండియా ఎస్యూరెన్స్ సంస్థలో అవకాశం!

న్యూ ఇండియా ఎస్యూరెన్స్ కంపెనీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. జనరలిస్ట్, స్పెషలిస్టు... అన్నీ కలిపి దేశవ్యాప్తంగా 450 పోస్టులు భర్తీచేయనున్నారు. ఇన్సూరెన్స్ ఏఓ లేదా ఏఏఓ పరీక్షలు బ్యాంకు పీఓ పరీక్షల స్థాయిలో ఉంటాయి. పీఓతో పోల్చితే.. ఎక్కువ జీతం, తక్కువ పని ఒత్తిడి .. తదితర కారణాల వల్ల అభ్యర్థులు దీనికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. పరీక్ష, ఎంపిక విధానం కూడా బ్యాంకు పీఓ మాదిరిగానే ఉంటుంది.

పిలుస్తున్నాయి.. ఏఓ కొలువులు!

ఏ ఓ ఉద్యోగాల నియామకంలో మూడు దశల ఎంపిక విధానం ఉంటుంది. మొదటి దశలో నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షలో కనీస మార్కులతో అర్హత సాధించే అభ్యర్థుల్లో పోస్టుల సంఖ్యకు 15 రెట్ల మందిని రెండో దశలోని మెయిన్స్ పరీక్షకు ఎంపిక చేస్తారు. దానిలో అర్హత సాధిస్తే మూడో దశలో నిర్వహించే ఇంటర్వ్యూకు ఎంపిక వుతారు. దీనిలో అర్హత సాధించిన మొత్తం అభ్యర్థుల మెయిన్స్ లోని ఆబ్జెక్టివ్, ఇంటర్వ్యూల మార్కులను 75: 25 నిష్పత్తిలో తీసుకుని తుది ఎంపిక చేస్తారు. ప్రిలిమినరీ పరీక్ష, మెయిన్స్‌లోని డిస్క్రిప్టివ్ టెస్ట్‌లు అర్హత పరీక్షలు మాత్రమే.

జీతభత్యాలు: ఎంపికైన అభ్యర్థులకు రూ.50,925 మూలవేతనం ఉంటుంది. పెద్ద నగరాల్లో దాదాపు రూ.80,000 వరకూ వేతనం అందుతుంది. దీంతోపాటు పీఎఫ్ఆర్డీఏ, గ్రాట్యుటీ, ఎల్టీఏస్, మెడికల్, వసతి మొదలైన సదుపాయాలుంటాయి.

పదోన్నతి క్రమం: అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా చేరినవారు పదోన్నతులతో అంచెలంచెలుగా అసిస్టెంట్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్, డివిజినల్ మేనేజర్, సీనియర్ డివిజినల్ మేనేజర్, చీఫ్ మేనేజర్/ రీజనల్ మేనేజర్, జనరల్ మేనేజర్, చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) హోదా వరకు చేరుకునే అవకాశం ఉంటుంది.

ఇన్సూరెన్స్, బ్యాంకు పరీక్షల్లో తక్కువ సమయం ఉంటుంది. కాబట్టి చాలా వేగంగా ప్రశ్నలను సాధించాలి. న్యూ ఇండియా సంస్థ ప్రిలిమినరీ పరీక్షలో 100 ప్రశ్నలను 60 నిమిషాల్లో, మెయిన్స్‌లో 200 ప్రశ్నలను 150 నిమిషాల్లో పూర్తిచేయాలి. బాగా సాధన చేస్తూ వేగంగా జవాబులను గుర్తించగలిగేలా షార్ట్‌కట్ పద్ధతులు ఉపయోగించాలి. అలా చేస్తేనే ఎక్కువ ప్రశ్నలకు సమాధానం ఇవ్వవచ్చు!

పరీక్షలు ఏ తీరు?

ప్రిలిమినరీ పరీక్షలో మూడు విభాగాలుంటాయి. అవి: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్. మెయిన్స్ ఆబ్జెక్టివ్ పరీక్షలో.. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్ విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. డిస్క్రిప్టివ్ ఇంగ్లిష్‌లో లెటర్, ఎస్సే రాయాలి.

సన్నద్ధత ఎలా?

ప్రిలిమినరీ పరీక్షను సెప్టెంబరు నెలలో నిర్వహిస్తారు. మెయిన్స్ పరీక్ష అక్టోబరులో ఉంటుంది. అభ్యర్థులు ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు కలిపి ఉమ్మడిగానే సన్నద్ధతను కొనసాగించాలి. మెయిన్స్ పరీక్షలో ప్రిలిమ్స్‌లోని మూడు సబ్జెక్టులతో పాటు జనరల్ అవేర్‌నెస్ విభాగముంది. ప్రిలిమ్స్ పరీక్ష వరకూ ప్రిపరేషన్ పూర్తయ్యేలా చూసుకోవాలి. అంటే.. 45 రోజుల్లో ప్రిపరేషన్ పూర్తవ్వాలి. మొదటిసారి పరీక్ష రాసే అభ్యర్థులు ప్రాథమికాంశాలతో సన్నద్ధత ప్రారంభించాలి. సబ్జెక్టులపై అవగాహన ఉండే అభ్యర్థులు బాగా సాధన చేయాలి. లేకపోతే ముందుగా వివిధ టాపిక్స్ బేసిక్స్ నేర్చుకుని ఆపై వాటిలో ఉండే వివిధ స్థాయిలలోని ప్రశ్నలను బాగా సాధన చేయాలి.

ఆన్‌లైన్ టెస్ట్‌లు: పరీక్ష విధానానికి అలవాటు పడటానికీ, నిర్ణీత సమయంలో ఎన్ని ప్రశ్నలు సాధించగలుగుతున్నారో తెలుసుకోవడానికీ ఆన్‌లైన్ పద్ధతుల్లో టెస్ట్‌లు రాయాలి. దీని కోసం టాపిక్‌లవారీ టెస్ట్‌లు, సబ్జెక్టులవారీ టెస్ట్‌లు, ఏఓ పరీక్ష తరహాలో ఉండే మాదిరి టెస్ట్‌లు రాయాలి. టాపిక్స్ పూర్తయ్యేవరకూ టాపిక్ టెస్ట్‌లు, ఆ తర్వాత సబ్జెక్టులవారీ మాదిరి పరీక్షలు రాస్తే ఉపయోగముంటుంది.

ఈ టాపిక్స్ ముఖ్యమైనవి

క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్: సింప్లిఫికేషన్స్, అప్రాక్సిమేషన్స్, నంబర్ సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, క్వాంటిటీ కంపారిజన్స్, డేటా ఇంటర్‌ప్రెటేషన్, అరిథ్‌మెటిక్ టాపిక్స్. వీటిలో రేషియో, ఏవరేజి, పర్సంటేజి, ఏజెస్, ప్రాఫిట్ అండ్ లాస్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంటరెస్ట్, టైమ్ అండ్ వర్క్, టైమ్ అండ్ డిస్టెన్స్, ఎలిగేషన్, మెన్సురేషన్, పర్ముటేషన్ - కాంబినేషన్, ప్రాబబిలిటీ.

రీజనింగ్: ఆల్ఫా-న్యూమరిక్ సిరీస్, కోడింగ్-డీ కోడింగ్, డైరెక్షన్స్, బ్లడ్‌రిలేషన్స్, ఆర్డర్ అండ్ ర్యాంకింగ్, ఇన్ ఈక్వాలిటీస్, వెన్ డయాగ్రమ్, సిలాజిజమ్, పజిల్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్, ఇన్‌పుట్-అవుట్ పుట్, డెసిషన్ మేకింగ్, స్టేట్‌మెంట్స్.

ఇంగ్లిష్: గ్రామర్ ఆధార ప్రశ్నలు, రీడింగ్ కాంప్రహెన్షన్, ఒకాబ్యులరీ (సినానిమ్స్/ యాంటనిమ్స్). ప్రధానంగా సెంటెన్స్ కరక్షన్, రీ-అరేంజ్‌మెంట్ ఆఫ్ సెంటెన్సెస్, ఫిల్లర్స్, క్లోజ్‌టెస్ట్, సెంటెన్స్ రీ ఆర్డర్ మొదలైన గ్రామర్ ఆధారిత ప్రశ్నలు బాగా సాధన చేయాలి.

జనరల్ అవేర్‌నెస్: కరెంట్ అఫైర్స్, ఇన్సూరెన్స్ అవేర్‌నెస్, స్టాటిక్ జి.కె.. వీటితోపాటు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, వార్తల్లోని వ్యక్తులు, ముఖ్యమైన ప్రదేశాలు, పుస్తకాలు-రచయితలు, అవార్డులు, క్రీడావార్తలు మొదలైనవి బాగా చదవాలి. గతంలో జరిగిన పరీక్షల పేపర్లను గమనిస్తే ప్రశ్నల సరళి అర్థమవుతుంది. దీనికి అనుగుణంగా సన్నద్ధత కొనసాగించాలి. ఒక ప్రణాళిక తయారుచేసుకుని రోజుకు 10-12 గంటల సమయం శ్రద్ధగా ప్రిపేర్ అయితే ఈ పరీక్షల్లో విజయం సాధించవచ్చు!

– డా.జి.ఎస్. గిరిధర్
డైరెక్టర్, రేస్ ఇన్‌స్టిట్యూట్

నోటిఫికేషన్ వివరాలు

పోస్టుల సంఖ్య	:	450 (జనరలిస్ట్-120, స్పెషలిస్ట్-330)
విద్యార్హత	:	డిగ్రీ/ పీజీ (60 శాతం మార్కులు)
(01.08.23 నాటికి)		(జనరలిస్టు పోస్టులకు)
వయసు	:	21-30 సంవత్సరాలు
(01.08.23 నాటికి)		(జనరల్ అభ్యర్థులు)
దరఖాస్తు ఫీజు	:	రూ.850 (ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ రూ.100)
దరఖాస్తు తేదీ	:	01.08.23 నుంచి 21.08.23
ప్రిలిమ్స్ పరీక్ష	:	09 సెప్టెంబరు 2023
మెయిన్స్ పరీక్ష	:	08 అక్టోబరు 2023
వెబ్‌సైట్	:	www.newindia.co.in

ప్రిలిమ్స్

సబ్జెక్టు	ప్రశ్నలు	మార్కులు	వ్యవధి
ఇంగ్లిష్ లాంగ్వేజ్	30	30	20 నిమిషాలు
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్	35	35	20 నిమిషాలు
రీజనింగ్ ఎబిలిటీ	35	35	20 నిమిషాలు
మొత్తం	100	100	60 నిమిషాలు

మెయిన్స్ (జనరలిస్ట్)

సబ్జెక్టు	ప్రశ్నలు	మార్కులు	వ్యవధి
జనరల్ అవేర్‌నెస్	50	50	30 నిమిషాలు
ఇంగ్లిష్ లాంగ్వేజ్	50	50	40 నిమిషాలు
రీజనింగ్	50	50	40 నిమిషాలు
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్	50	50	40 నిమిషాలు
మొత్తం	200	200	150 నిమిషాలు
ఇంగ్లిష్ డిస్క్రిప్టివ్ పరీక్ష (ఎస్సే అండ్ లెటర్ రైటింగ్)	2	30	30 నిమిషాలు

మెయిన్స్ (స్పెషలిస్ట్)

సబ్జెక్టు	ప్రశ్నలు	మార్కులు	వ్యవధి
జనరల్ అవేర్‌నెస్	40	40	25 నిమిషాలు
ఇంగ్లిష్ లాంగ్వేజ్	40	40	30 నిమిషాలు
రీజనింగ్	40	40	30 నిమిషాలు
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ టెక్నికల్, ప్రొఫెషనల్ పరిజ్ఞానాన్ని పరీక్షించే అదనపు పరీక్ష	40	40	30 నిమిషాలు
మొత్తం	200	200	150 నిమిషాలు
ఇంగ్లిష్ డిస్క్రిప్టివ్ పరీక్ష (ఎస్సే అండ్ లెటర్ రైటింగ్)	2	30	30 నిమిషాలు

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

ఫీల్డ్ సేల్స్

సంస్థ: హమ్‌మీ టెక్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, సేల్స్, సేల్స్ ఫోర్స్, తెలుగు మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/9c961a

ఫీల్డ్ సేల్స్

సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 2
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/c3f0d3

ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్

సంస్థ: ఎఫర్డబుల్ ఆర్గానిక్ స్టోర్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఆఫీస్, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/98521d

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫండ్‌రైజింగ్

సంస్థ: తారే జమీన్ ఫౌండేషన్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఫండ్‌రైజింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/d49659

ఫండ్‌రైజింగ్

సంస్థ: స్కోప్ ఫర్ ఛేంజ్
స్టైపెండ్: నెలకు రూ.1,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: ఫండ్‌రైజింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/ec28a3

ఎంబీబీఎస్ కాకుండా..

బైపీసీ గ్రూప్‌తో ఇంటర్ చదివాను. ఎంబీబీఎస్ కాకుండా .. ఈ గ్రూపు విద్యార్థులు ఏయే వృత్తి విద్యా కోర్సులు చదవొచ్చు?
– కె. వెంకటేష్

■ ఇంటర్ బైపీసీ తర్వాత నర్సింగ్, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ, బయో మెడికల్ ఇంజినీరింగ్, జెనెటిక్స్, ఫోరెన్సిక్ సైన్సెస్, ఫిజియో థెరపీ, ఫార్మసీ, ఆప్టోమెట్రీ, హెల్త్ సైకాలజీ, ఆక్యుపేషనల్ థెరపీ, నేచురోపతి, న్యూట్రిషన్, హోమ్ సైన్స్, హార్టి కల్చర్, ఆక్వా కల్చర్, ఫిషరీస్, ఫారెన్స్టీ, జియాలజీ, ఫుడ్ సైన్స్, న్యూరో సైన్స్ కోర్సులు చదివే అవకాశం ఉంది. బయాలజీకి సంబంధం లేని ప్రొఫెషనల్ కోర్సుల విషయానికొస్తే- ఐదు సంవత్సరాల ఎల్ఎల్బీ, బీబీఏ, టూరిజం, విజువల్ డిజైన్, హోటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఫ్యాషన్ టెక్నాలజీ, మల్టీమీడియా, మాస్ కమ్యూనికేషన్ లాంటి కోర్సులు చదవవచ్చు. సాధారణంగా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రతి సంవత్సరం జులైలోగా పూర్తవుతాయి. కొన్ని కోర్సులకు ప్రవేశ పరీక్షల్లో సాధించిన ప్రతిభ ఆధారంగా కేంద్రీకృత అడ్మిషన్లు నిర్వహిస్తారు. మరి కొన్ని కోర్సుల్లో ఇంటర్‌లో పొందిన మార్కుల ఆధారంగా ప్రవేశం పొందవచ్చు.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

విసుగును వదిలి.. హుషారుగా!

ఓపక్క చదవాల్సిన పాఠాలూ, రాయాల్సిన నోట్సులూ, చేయాల్సిన పనులూ ఎన్నో ఉంటాయి. మరోపక్క జోరున కురిసే వర్షంలో కాలేజీకి వెళ్లి రావాలంటేనే విసుగ్గా ఉంటుంది. అంతేకాదు బద్ధకం, చిరాకు, ఎక్కువసేపు నిద్రపోవాలనిపించడం.. లాంటి ఇబ్బందులెన్నో ఈ కాలంలో ఎదురవుతుంటాయి. వణికించే చలికాలంలో, నడి వేసవిలోనూ ఇలాంటి అసౌకర్యాలు లేకపోలేదు. వీటన్నిటి మధ్యా చదవడానికి మూడ్ రాదు కూడా. ఇలాంటి సమయాల్లో ఏం చేయాలో చూద్దామా?

వానల జోరు ఎక్కువగా ఉన్నపుడు బాగా మబ్బులు పట్టి సూర్యుడు కనిపించకుండా ఉండటం సహజమే. అయినప్పటికీ వర్షం వెలిశాక ఆరుబయట ప్రకృతి ఒడిలో కాసేపైనా గడపడానికి ప్రయత్నించాలి. చినుకులకు చిరాకుపడి నాలుగ్గోడల మధ్యే ఉండిపోతే.. ఒకలాంటి స్తబ్ధత ఆవరిస్తుంది. దాంతో అలా బద్ధకంగా కూర్చోవాలనిపిస్తుందిగానీ ఏ పనీ చేయాలనిపించదు.

- ఎక్కువ సమయం ఒంటరిగా గడపకుండా స్నేహితులను కలవడానికి ప్రయత్నించాలి. అలా వీలు కాకపోతే ఫోన్‌లోనైనా పలకరించాలి. అలాగే కుటుంబ సభ్యులతోనూ తరచూ మాట్లాడాలి. దాంతో కాస్త దిగులుంటే తగ్గి.. ఆరోజు చేయాల్సిన పనులను పూర్తిచేయడానికి ఉత్సాహంగా అడుగులు వేస్తారు.
- మనసుకు నచ్చే పనులు చేయడానికి ప్రయత్నించాలి. మీ మీద మీరు శ్రద్ధపెట్టి మిమ్మల్ని కాస్త పట్టించుకోవాలి కూడా. అందుకోసం గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేయడం, ఇష్టమైన పాటలు వినడం, పుస్తకాలు చదవడం, పజిల్స్ పూరించడం, ఇండోర్ గేమ్స్ ఆడటం లాంటివి చేయొచ్చు. ఎలాగూ ఈకాలంలో ఇంట్లో ఉండే సమయం కాస్త ఎక్కువగానే ఉంటుంది. కాబట్టి దాన్ని ఇష్టమైన పనులకు కేటాయించుకుంటే ప్రయోజనం ఉంటుంది.
- మనసుకు నచ్చే పనులు చేయడం వల్ల మూడ్ మెరుగవుతుంది. క్రమంగా విసుగు మాయమై దాని స్థానంలో కొత్త ఉత్సాహం వస్తుంది. దాంతో పనులను వాయిదా వేసుకుంటూ వెళ్లకుండా ఎప్పటి పనులను అప్పుడే పూర్తిచేయగలుగుతారు.



- శరీరకంగా చురుగ్గా ఉంటే.. మానసికంగానూ ప్రశాంతంగా ఉండగలుగుతారు. అందుకోసం వ్యాయామాలు, యోగా, ధ్యానం ఎంతో ఉపయోగపడతాయి. ఇవి చేయడానికి ఆసక్తి లేకపోతే కాసేపు ఇష్టమైన ఆటను ఆడుకోవచ్చు. ఇంట్లోనే స్కిప్పింగ్ లేదా డ్యాన్స్ చేయొచ్చు. దాంతో శరీరానికి వ్యాయామం అంది రోజంతా చురుగ్గా ఉండగలుగుతారు.
- మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే... మూడ్‌ను మార్చడానికి ఆహారమూ తోడ్పడుతుంది. ముఖ్యంగా వ్యాధినిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవడానికి ప్రయత్నించాలి. ఉదయాన్నే గ్రీన్‌టీ లేదా అల్లం టీ తాగడం, పోషకాహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలినీ ఆచరిస్తే.. ఏ కాలంలోనైనా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండగలుగుతారు.

నోటిఫికేషన్స్ ప్రవేశాలు

స్విమ్స్‌లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు

శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(స్విమ్స్), తిరుపతి యూజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

కోర్సు, సీట్ల వివరాలు:
1. బ్యాచిలర్ ఆఫ్ నర్సింగ్(బీఎస్సీ-ఎన్): 100 సీట్లు
2. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ(బీపీటీ): 50 సీట్లు
3. బీఎస్సీ అనెస్తీషియా టెక్నాలజీ(ఏటీ): 12 సీట్లు
4. బీఎస్సీ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (ఎంఎల్‌టీ): 20 సీట్లు
5. బీఎస్సీ రేడియోగ్రఫీ, ఇమేజింగ్ టెక్నాలజీ (ఆర్ఐటీ): 9 సీట్లు
6. బీఎస్సీ కార్డియాక్ పల్మనరీ పెర్ఫ్యూజన్ టెక్నాలజీ: 02 సీట్లు
7. బీఎస్సీ ఈసీజీ, కార్డియోవాస్కులర్ టెక్నాలజీ: 08 సీట్లు
8. బీఎస్సీ డయాలసిస్ టెక్నాలజీ (డీటీ): 12 సీట్లు
9. బీఎస్సీ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ టెక్నాలజీ: 04 సీట్లు
10. బీఎస్సీ న్యూరోఫిజియాలజీ టెక్నాలజీ: 04 సీట్లు
11. బీఎస్సీ రేడియోథెరపీ టెక్నాలజీ(ఆర్‌టీ): 05 సీట్లు
12. బీఎస్సీ న్యూక్లియర్ మెడిసిన్ టెక్నాలజీ: 02 సీట్లు

అర్హత: 45% మార్కులతో ఇంటర్ బైపీసీ ఉత్తీర్ణతతో పాటు, ఏపీ ఈఏపీసెట్-2023 ర్యాంకు సాధించి ఉండాలి.
దరఖాస్తు రుసుము: రూ.2360 (బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రూ.1888)
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 05-08-2023.
వెబ్‌సైట్: https://svimstpt.ap.nic.in/

నల్సార్ యూనివర్సిటీలో ఎంఏ, డిప్లొమా

నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్ దూరవిద్య కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ప్రోగ్రామ్ వివరాలు:
ఎంఏ: ఏవియేషన్ లా అండ్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్, సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ లా, స్పేస్ అండ్ టెలికమ్యూనికేషన్ లా, మారిటైమ్ లా తదితరాలు. **వ్యవధి:** రెండేళ్లు
అడ్వాన్స్‌డ్ డిప్లొమా: పేటెంట్ లా, సైబర్ లా, మీడియా లా, ఇంటర్నేషనల్ హ్యూమనిటేరియన్ లా, ఆల్టర్నేటివ్ డిస్‌ప్యూట్ రెజల్యూషన్, ఫ్యామిలీ డిస్‌ప్యూట్ రెజల్యూషన్, కార్పొరేట్ టాక్సేషన్ **వ్యవధి:** ఏడాది.
అర్హత: బ్యాచిలర్ డిగ్రీ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 10-08-2023.
వెబ్‌సైట్: https://apply.nalsar.ac.in/ddeapplicationform?nis=6

ఏపీ స్టడీ సర్కిల్‌లో ఉచిత సివిల్స్, గ్రూప్-1, 2 కోచింగ్

ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ వివిధ కేంద్రాల్లో సివిల్ సర్వీసెస్, గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఉచిత శిక్షణ అందిస్తోంది.

పరీక్ష పేరు, శిక్షణ కేంద్రం:
1. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కోచింగ్: విశాఖపట్నం
2. ఏపీపీఎస్సీ గ్రూప్-1 సర్వీసెస్: విజయవాడ
3. ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్: తిరుపతి

అర్హత: ఏదైనా డిగ్రీ. అభ్యర్థి ఏపీకి చెందిన వారై, కుటుంబ వార్షికాదాయం రూ.6.00 లక్షలు మించకూడదు.
వయోపరిమితి: 21-32 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; బీసీలకు మూడేళ్ల గరిష్ఠ వయోపరిమితి ఉంటుంది.
ఎంపిక: ప్రవేశ పరీక్షతో.
దరఖాస్తు ఫీజు: ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 05-08-2023.
వెబ్‌సైట్: https://apstdc.apcfss.in/

అప్రెంటిస్‌షిప్

ఆర్ఆర్‌సీఏటీలో 150 అప్రెంటిస్‌లు

మధ్యప్రదేశ్‌లోని రాజారామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ(ఆర్ఆర్‌సీఏటీ) అప్రెంటిస్ దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్, ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్, మెకానిక్ రిఫ్రిజిరేషన్, పవర్ ఎలక్ట్రానిక్స్, కార్పెంటర్, మాసన్, హార్టికల్చర్ అసిస్టెంట్ తదితరాలు.
అర్హత: సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ ఉత్తీర్ణత. **వయసు:** 18-22 ఏళ్లు ఉండాలి. **స్టైపెండ్:** నెలకు రూ.11600 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్‌తో
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 22.08.2023
వెబ్‌సైట్: https://www.rrcat.gov.in/

వాక్ ఇన్స్

రిమ్స్-ఆదిలాబాద్‌లో 147 ఫ్యాకల్టీ పోస్టులు

ఆదిలాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) 147 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్, సీఏఎస్ ఆర్ఎంఓ.
విభాగాలు: కార్డియాలజీ, యూరాలజీ, రేడియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, మెడికల్ ఆంకాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ఈఎన్‌టీ, సైకియాట్రీ, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, పాథాలజీ, ఫార్మకాలజీ, ఫిజియాలజీ, అనాటమీ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎంబీబీఎస్/ ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ/ ఎంసీహెచ్.
ఎంపిక: ఇంటర్వ్యూతో **దరఖాస్తు:** అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలి.
ఇంటర్వ్యూ తేదీ: 02.08.2023 **ఇంటర్వ్యూ సమయం:** ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 వరకు.
వెబ్‌సైట్: https://adilabad.telangana.gov.in/